శనివారం, తెలంగాణ
25 ఏప్రిల్ 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు తక్షణమే ఇవ్వాలి

### బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు



**పాలేరు ఏప్రిల్ 24( నినాదం)**
నేలకొండపల్లి మండల పరిధిలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లును తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు.జీతభత్యం లేని విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరుల పాత్ర ఈ సమాజంలో ఎంతో ఘనసీయమైనదని కొనియాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తాము అన్న మాట నీటి మూట లాగా మిగిలి పోయిందన్నారు. సమాజంలో విలేకరిగా బాధ్యతగా పనిచేస్తున్న వారికి వారి వారి సంస్థల నుండి జీతభత్యాలు కూడా ఏమీ లేకపోగా కనీసం ప్రభుత్వం నుండి ఏదో సహాయం అందుతుందన్న ఆశ కూడా అందనిద్రాక్ష పుల్లన అన్న.చందంగా మారిందన్నారు.ఎంతో మంది జర్నలిస్టులు కుటుంబాలను పనంగా పెట్టి జర్నలిస్టు వృత్తిలో కొన సాగుతున్నారని, అటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఏ రకమైన చేయూత లేక వారి పరిస్థితి దయనీయంగా,మారిందని వారికి తక్షణమే ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,కనీసం వారికి నిలువ నీడ కోసం జర్నలిస్టుల కుటుంబాలకు భరోసగా కనీస నివాసం కోసం ఇండ్ల స్థలాలు ఇండ్లును తక్షణమే మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు యాదవ్ కి బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు వినతిపత్రం అందజేశారు.

## భవిష్యత్ రాజకీయాలు వేదిక కానున్న ప్లీనరీ

### ఆశాస్త్రీయమైన డీలిమిటేషన్ కేంద్రం కుట్ర

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు



**పాలేరు ఏప్రిల్ 24( నినాదం):** హైద్రాబాద్ లో మే 12 న జరగనున్న తెలంగాణ జన సమితి ప్లీనరీ భవిష్యత్ రాజకీయాలకు వేదిక కానున్నదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.టీజేఎస్ 4 వ ప్లీనరీ హైద్రాబాద్ లో మే 12 న జరుగుతుందని తెలిపారు.ఈ ప్లీనరీ ను జయప్రదం చేయాలని కోరుతూ.గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక తెలంగాణ ను నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. కేంద్రం రాష్ట్రాల ప్రాభాల్యం ను తగ్గించేందుకు ఆ శాస్త్రీయైమన డీలిమిటేషన్ ను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రం కుట్రల ను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు, పి.ధనమూర్తి, మల్సూర్, ఆంజనేయులు, యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ డిటిఎఫ్ ఫోర్స్

## వేణుగోపాల్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో తనిఖీలు..

### పట్టుబడ్డ నల్లబెల్లం



**పాలేరు ఏప్రిల్ 24( నినాదం):** ఖమ్మం జిల్లా టాస్క్ ఫోర్స్ డీటీఫ్ బృందం,ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం కోనాయగూడెం సమీపంలోని తండా ప్రాంతంలో నల్లబెల్లం అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు నేలకొండపల్లి సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్‌గిరి తండా, కోనాయగూడెం ప్రాంతాల్లో ఐడీ మరియు బెల్లం నిల్వలపై తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో ఒక నల్లబెల్లం కేసును గుర్తించి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కోనాయగూడెం గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాస్ తన ఇంట్లో అక్రమంగా నల్లబెల్లాన్ని తయారు చేసి గుడుంబా తయారీదారులకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి,1.944 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఏఈఎస్ వేణుగోపాల్ రెడ్డి, డిటిఎఫ్ సీఐ కరుణశ్రీ, నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ సీఐ రమేష్, ఎస్సై లతతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ మద్యం తయారీకి సహకరించే వారిపై, నల్లబెల్లం నిల్వలు, రవాణా మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని,చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా

## సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో జీడిమెట్లలో భారీ ర్యాలీ

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం):** ఆర్టీసీ కార్మికుల సమ్మెకుమద్దతుగా జీడిమెట్ల ఆర్టీసీ డిపో కార్మికులు మూడోరోజు శుక్రవారం నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల డిపో వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22 నుండి ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు, జీడిమెట్ల ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక కార్మికులు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చూపిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సూచించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రావలసిన సుమారు రు. 400 కోట్లతో పాటు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించి, సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలని




సూచించారు. అద్దె బస్సుల ముసుగులో సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఎలక్ట్రిసిటీ బస్సులు ప్రైవేటు వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి నడపడం మానుకొని ప్రభుత్వమే నేరుగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి, వాటిని సంపూర్ణంగా ఆర్టీసి సంస్థకే అప్పగించాలని ప్రభుత్వానికి తెలిపారు. ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి. ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ నియామకాలను వెంటనే చేపట్టి కార్మికులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించాలి. గుర్తింపు సంఘం ఎన్నికలను జరపకపోవడం అంటే వారి హక్కులను కాలరాస్తూ, కార్మికుల గొంతు నొక్కడమే అని విమర్శించారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి.




సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 39 వేల మంది కార్మికులు రోడ్డున పడేలా రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయాణికుల, ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుల అంజయ్య, టీవీఎస్ రమణ, ఏఐటియుసి నాయకులు ఉమా మహేష్, స్వామి, హరినాథ్, నరసింహారెడ్డి, కే శీను, ఆంజనేయులు, మల్లారెడ్డి, శ్రీశైలం, జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు రాజు, గోవర్ధన్, గీత, డానియల్, ఆర్టీసీలోని వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగి ఆత్మాహుతి.. నర్సంపేటలో విషాదం





- శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ సాయం చేయాలి
- మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

**నల్లబెల్లి, ఏప్రిల్ 24 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగి కోల శంకర్ గౌడ్ ఆత్మాహుతి చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపగా, కార్మిక సంఘాలు సామాజిక వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, శంకర్ గౌడ్ తనతో పాటు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే సంకల్పంతో తీవ్ర నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోవడం వల్ల ఆయన ఆత్మాహుతికి పాల్పడినట్లు పేర్కొన్నారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ, శంకర్ గౌడ్ మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం, రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించడం,నివాసం లేని వారి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని హామీలు అమలు అయ్యే వరకు మోకుదెబ్బ సంస్థ కుటుంబానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ముతోజీపేటలో శంకర్ గౌడ్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మద్దెల శ్రీనివాస్ గౌడ్, గిరాగాని సాంబయ్య గౌడ్, సొల్తీ సారయ్య గౌడ్, నాతి సదానందం గౌడ్, గిరాగాని కిరణ్ గౌడ్, మొదలగాని సురేష్ గౌడ్, మాచర్ల ఐలు మల్లు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గండి రాము గౌడ్, సొల్తీ మధు గౌడ్, బత్తిని వెంకట్ గౌడ్, బొమ్మగాని రవీందర్ గౌడ్, వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజ్ ముందస్తు అరెస్ట్



**జవహర్ నగర్, ఏప్రిల్ 24 (నినాదం):** ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజును జవహర్ నగర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపేందుకు వెళుతున్నాడనే సమాచారంతో దమ్మాయిగూడలో నివాసముంటున్న విశారదన్ మహరాజును శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని... ప్రభుత్వం మేల్కొని ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. సిఐ సైదులు, ఎస్సైలు రామ్ నాయక్, ఇద్రిస్ అలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి తీరని లోటు

### ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్షావలి, కిషన్





**జవహర్ నగర్, ఏప్రిల్ 24 (నినాదం):** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి తీవ్రంగా కలిసివేసిందని ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన తప్పిదమని ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్షావలి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. డ్రైవర్ శంకర్ గౌడ్ మరణానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ రెండు కోట్ల నష్టపరిహారాన్ని బాధిత కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. బలవన్ మరణాలతో సమస్యలు పరిష్కారం కావని కార్మిక ఐక్యతను చాటుతూ శాంతియుతంగా ఉద్యమించడంతోనే హక్కులు దక్కుతాయి అన్నారు. ఆత్మ బలిదానాలతోనే తెలంగాణ సాధ్యమైందని సాధించుకున్న తెలంగాణలో ఇకపై ఆత్మహత్యలు చూడమని అనుకుంటే ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. శంకర్ గౌడ్ మృతి పై ప్రభుత్వ పెద్దలు మొసలి కన్నీరు కార్చడం మానుకొని ఆర్టీసీ సమస్యలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు..

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజు



**పాలేరు ఏప్రిల్ 24( నినాదం)**
శుక్రవారం రోజు కలెక్టరేట్లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఘాటుగా విమర్శించారు.బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు.రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు.వీరు మొసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు.రైతులు అంత యార్డ్ లలో బస్తాలను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు.రైతులకు అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు.ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఇప్పటికే మూపై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఇంకా అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటికే 50వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### దళితరత్న అవార్డులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఏప్రిల్ 24 (నినాదం):**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి దళిత సామాజిక వర్గానికి విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను గుర్తించి "దళిత రత్న అవార్డులు" అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న వారికి ఈ విధంగా గుర్తింపు ఇవ్వడం చాలా ఆనందదాయకమని తెలిపారు. దళిత నాయకులు వివిధ రంగాలలో చేసిన సేవలకు గాను దళిత రత్న అవార్డు అందుకోవడం శుభ పరిణామమని అన్నారు.దళితుల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డుల ప్రదానానికి కృషి చేసిన రావుల అంజయ్య, శరణగిరి తదితరులను ఎమ్మెల్యే మర్రి ప్రత్యేకంగా అభినందించారు. దళిత రత్న అవార్డు అందుకున్న వారు:శివశంకర్, మహేష్, సర్వేష్, భాస్కర్, స్వామి, వీరేష్, మునియా నాయక్, పెంటయ్య, రవీందర్, నరేష్, రంజిత్, సంజీవ, గణేష్ నాయక్, గణేష్, నర్సింగ్ తదితరులు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



**పాలేరు ఏప్రిల్, 24( నినాదం):** నేలకొండపల్లిలో శుక్రవారం నాడు అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గుగ్గిళ్ళ దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దివ్యమూర్తి మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24 న 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన జ్ఞాపకార్థం, గ్రామీణ స్వపరిపాలనను పంచాయతీల ప్రాముఖ్యతను గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని,2010 ఏప్రిల్ 24న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మొదటి పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రకటించారని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుంటుందని, దేశానికి గ్రామాలు వెన్నెముకలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వర్లు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షులు అవుట మధు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

### డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, ఏప్రిల్ 24(నినాదం):** ఆర్టీసీ సమ్మెలో పోరాడుతూ నర్సంపేట ఖానాపూర్ కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య పై, సమ్మె పై స్పందిస్తూ శుక్రవారం మాట్లాడుతూ శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని న్నారు. ఇది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యని ఆయన అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల అటు ఆర్టీసీ కార్మికులకు ఇటు సామాన్య ప్రజలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్మికులు ఎవ్వరు తొందర పాటు నిర్ణయాలు తీసుకోకూడదని కోరారు. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని, న్యాయబద్ధంగా పోరాడి హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.

శనివారం, తెలంగాణ
25 ఏప్రిల్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమం




**అల్వాల్, ఏప్రిల్ 24 (నినాదం):** అల్వాల్ సర్కిల్ ఎంట మాలజిస్ట్ విభాగం శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రశాంత్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత. నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. దోమల వల్ల మలేరియా డెంగు. లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోడి ఈ ఈ సత్యనారాయణ వేలు హాజరై అవగాహన కల్పించారు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీటిని నిలవకుండా పాత్రల ను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి కాలనీలో ఫాగింగ్ చేస్తున్నామని డిసి పేర్కొన్నారు.

## యువత క్రీడలలో ముందుకు రావాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 24 (నినాదం):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌకూర్ ప్రాంతానికి చెందిన సైక్లింగ్ ఛాంపియన్స్‌ను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు. క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఈ యువ సైక్లిస్టులు మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌకూర్ ప్రాంతానికి చెందిన ఈ సైక్లింగ్ ఛాంపియన్స్ మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రం, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది యువత క్రీడల వైపు ఆకర్షితులవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారుల కుటుంబ సభ్యులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం


### సర్పంచ్ సుమలత



**గుండాల, ఏప్రిల్ 24 (నినాదం):** గుండాల మండలంలోని శంబునిగూడెం గ్రామపంచాయతీలోని గౌరకలమడుగు గ్రామానికి చెందిన వట్టం ఎర్రమ్మ ఇటీవల ఎండలకు, వడదెబ్బకు గురై వారం రోజుల క్రితం చనిపోయారు. శంబునిగూడెం సర్పంచ్ సుమలత,సర్పంచ్ భర్త ఈసం రాజబాబు తో పాటు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులంతా కలిసి ఆ కుటుంబానికి క్వింటా బియ్యం అందించి కుటుంబానికి ఎప్పటికీ మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ సుమలత ధైర్యం చెప్పారు. ఇప్పటికే మండలంలో అనేక సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. మాపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి మా వైపు నుంచి ఆర్థిక సాయం అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల పక్షాన ఉండి ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పారు. శంబునిగూడెం పంచాయతీలో నెలకొన్న సమస్యలను మా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వట్టం కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల బుచ్చయ్య, వార్డు మెంబెర్ కుంజా సమ్మయ్య, కల్తీ గోవిందు, ఈసం పటేల్, కల్తీ రంగయ్య, కల్తీ రామస్వామి నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### సరూర్ నగర్ తహసీల్దార్ వేణు గోపాల్ పలు సూచనలు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సరూర్ నగర్ తహసీల్దార్ పి.వేణుగోపాల్ సూచించారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం, సరూర్ నగర్ మండలానికి సంబంధించిన సహాయ ఎన్నికల నమోదు అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లందరిని 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేయాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ 53 శాతమే అయిందని, మిగతా ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని పేర్కొంటూ బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి వారంలోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏల సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీల్లో సమావేశాలు నిర్వహించి ప్రతి ఓటరు మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఓటర్లు కూడా సహకరించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారు కూడా బిఎల్ఓలను కలిసి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ జ్యోతితో కలిసి స్వయంగా సరూర్నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని 8 ఓటింగ్ బూత్ లోని ఓటర్ ఇంటికి వెళ్లి బిఎల్ఓతో కలిసి మ్యాపింగ్ గురించి వివరించి, పలు సూచనలు చేశారు.

# ఓజోన్ ఆసుపత్రిలో సమ్మర్ క్యాంపు

**50శాతం డిస్కౌంట్ గైనకాలజీ**

**అత్యాధునిక ప్రత్యేక వైద్య సేవలు**

**ట్రాఫిక్ పోలీసులు, పాదాచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** ప్రస్తుతం వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎల్బీనగర్ ఓజోన్ ఆసుపత్రి యజమాన్యం ముందుకు వచ్చిందని, ప్రత్యేక వైద్య విభాగాలతో అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి సమ్మర్ క్యాంపు నిర్వహించడం శుభ పరిణామమని టీజీఎంసి చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్, టీజీఎంసి సభ్యులు డాక్టర్ జీ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ ఎన్టీఆర్ నగర్ ఖిల్లా మైసమ్మ దేవాలయం సమీపంలో ఉన్నటువంటి ఓజోన్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య విభాగం సమ్మర్ క్యాంపును ఓజోన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సత్యప్రసాద్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఇంద్రసేన్ రెడ్డి, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఓజోన్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ హిత అభిలాష్ కలపాల, మార్కెటింగ్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితర వైద్యులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవికాలంలో సామాజిక సేవను దృష్టిలో ఉంచుకొని ఓజోన్ ఆసుపత్రి యజమాన్యం ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపును ఏర్పాటు చేయడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈ క్యాంపులో దాదాపు మూడు నెలల పాటు కొన్ని ప్రత్యేక వైద్యం చికిత్సలకు 50 శాతం డిస్కౌంటుతో అత్యాధునిక వైద్య సేవలను అందించనున్నామన్నారు. ముఖ్యంగా మహిళల యొక్క ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గైనకాలజికి సంబంధించిన చికిత్సలకు 50 శాతం డిస్కౌంట్ ను ఈ మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. ఏప్రిల్ 24వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులో ప్రత్యేక వైద్య చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. దీంతోపాటుగా సామాజిక సేవలో భాగంగా ప్రతిరోజు మధ్యాహ్నం, సాయంత్రం ఆసుపత్రి ప్రాంగణంతో పాటు ఎల్బీనగర్, కొత్తపేట, ఉప్పల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు, పాదాచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రత్యేక సమ్మర్ క్యాంపులో ప్రధానంగా వేసవి తాపానికి ప్రజలు ఎవ్వరు గురి కాకుండా ఉండటం కోసం ఎఫ్ డి ఐ, డబ్ల్యూహెచ్ఓ ఆమోదించినటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లను వాటర్ లో కలిపి అందించనున్నట్లు తెలిపారు. ఓజోన్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ప్రైవేటు ఇన్సూరెన్స్ సైతం వైద్య సదుపాయాలకు ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. 24 గంటలు అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక వైద్య బృందం అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. నేడు వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నప్పటికీ కూడా, సామాన్యులకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఓజోన్ ఆసుపత్రి యజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. వైద్యాన్ని డబ్బుతో పోల్చకుండా సామాజిక బాధ్యతగా స్వీకరించామని ఈ సందర్భంగా ఓజోన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన ప్రత్యేక వైద్య బృందం, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలు తెలంగాణ ప్రభుత్వానికి చెంపపెట్టు

**• మురుకుంట్ల అరవింద్ శర్మ**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలు తెలంగాణ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం రామా కృష్ణాపురం డివిజన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక మేరకు హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించాలి అని అరవింద్ శర్మ తెలంగాణ ప్రభుత్వానికి హితవు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ ల్లో అవకతవకలు పై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఇచ్చిందని ఆయన వివరించారు. ఈ నివేదిక ఆధారంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన వివరించారు. కమిషన్ విచారణ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని తమ వాదనలను వినలేదని మాజీ సిఎం కేసిఆర్ మాజీ మంత్రి హరీష్ రావు హైకోర్టు ను ఆశ్రయించారు అని ఆయన తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్ళు తెరవాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అరవింద్ శర్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాధారం అని ఆయన అన్నారు. కేసిఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ కుట్రలను బీఆర్ ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకుల పైన అబద్ధపు ప్రచారాలు మాని, మెడిగడ్డ బ్యారేజి రిపేర్ చేసి రైతులకు న్యాయం చేయాలనీ, కేసీఆర్ పైన బురద చల్లే ప్రయత్నం మానుకొని మీరిచ్చిన అబద్ధపు హామీలను అమలు చేసి ప్రజా సమస్య లపై ద్రుష్టి పెట్టాలని హితహు పలికారు అదే విధంగా ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కు నివాళులు అర్పించడానికి వెళుతున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నీ పోలీసులు అరెస్టు ను ఆయన ఖండించారు. ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్ లను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరాశను వ్యక్తం చేయడానికి వెళుతున్న ఎమ్మెల్యేను అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, మారోజు రామాచారి, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కంచెర్ల శేఖర్, సిద్దగోని వెంకటేష్ గౌడ్, కొంద్రు శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, ముచ్చింతల జగన్, బాలు శ్రీ, శ్రీ మన్నారాయణ, వీరాస్వామి, మల్లేష్, జావీద్, నయిమ్ తదితరులు ఉన్నారు.

## రెడ్ల సంక్షేమానికే తెలంగాణ రెడ్డి సంఘం

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** రెడ్ల సంక్షేమానికే తెలంగాణ రెడ్డీ సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రెడ్డి సంఘం హడాక్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా రెడ్ల కోసం రెడ్ల సంక్షేమం కోసం చంపేట్ లో జిట్టా యాదవ్ రెడ్డి భవన్ లో తెలంగాణ రెడ్డి సంఘం కేంద్ర కార్యాలయం ప్రారంభించారు. హాడ్ హాక్ కమిటీ చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంఘాలు ఏకతాటి దిగి రావడం ఒకే సంఘం ఏర్పాటు చేయటం శుభ సూచకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ పాలకవర్గాన్ని కూడా నియమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెడ్డి బంధువులందరూ మంచి చెడులకు విద్య, వైద్య ఉద్యోగ వివిధ రంగాల్లో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు వారికి అవసరాలను కేంద్ర కార్యాలయానికి తెలియజేస్తే ఇక్కడ నుండి వారికి సహాయ సహకారాలు తమ వంతుగా అందజేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెడ్డి లందరూ ఒకటే రెడ్డి సంగం ఒక్కటే అనే నినాదంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న జిల్లా మరియు మండల స్థాయి గ్రామస్థాయి సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తామని అన్నారు. పేద రెడ్ల కోసం పేదరెడ్డి విద్యార్థుల కోసం సంఘం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు కొట్టం మధుసూదన్ రెడ్డి నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్నేపల్లి లింగారెడ్డి, మడప కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య సలహా దారులు బొక్క భూపాల్ రెడ్డి నావల్గా సత్యనారాయణ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి నల్ల సంజీవ రెడ్డి. కో కన్వీనర్లు గంగుల శ్రీలత రెడ్డి, నూకల పద్మా రెడ్డి, నందికొండ గీతా రెడ్డి, దేవిరెడ్డి విజితా రెడ్డి మరియు సభ్యులు మేక సోమి రెడ్డి, రణధీర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా పనిచేస్తే విజయం సాధించవచ్చు

**సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, లీగల్ సెల్ అత్తారిటీ డిప్యూటీ చీఫ్ శరత్ బాబు**



**సిద్దిపేట ఏప్రిల్ 24(నినాదం):** నిజాయితీగా పని చేస్తే విజయం దానంతట అదే వరిస్తుందని సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, లీగల్ సెల్ అత్తారిటీ డిప్యూటీ చీఫ్ శరత్ బాబు అన్నారు. మూట్ కోర్టు ప్రాజెక్టు లో బాగంగ వినాయక లా కాళశాల విద్యార్థులు శుక్రవారం సిద్దిపేట లొని కోర్టు లను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ అడ్వకేట్స్ నిజాయితీగా పని చేయాలన్నారు. ఎక్కువ లాంగ్వేజ్లు నిర్చుకోవడం వల్ల, సబ్జెక్టు పై పట్టు సాధిస్తే కేసులను చాలా సులభంగా గెలవచ్చుని సూచించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అత్తారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చైల్డ్ మ్యారేజ్, ప్రొటెక్షన్ అవగాహన సదస్సులో లా విద్యార్థులు పాల్గొన్నారు. డీ ఎస్ ఎల్ డిప్యూటీ చీఫ్ శరత్ బాబు విద్యార్థులకు చైల్డ్ ప్రొటెక్షన్, చైల్డ్ మ్యారేజ్ పై ఉన్న చట్టలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి సదానందం,లా కళాశాల చైర్మన్ రాజు, వైస్ ప్రిన్సిపల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ వ్యాధులను అరికట్టడంలో టీకాలే పిల్లల ప్రాణాలకు రక్షణ


### ఎస్. నరసింహారావు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** ప్రాణాపాయ వ్యాధులను అరికట్టడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, టీకాల వల్ల అనేక ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్, ఎం'బ్రేస్ డా. ఎస్. నరసింహారావు తెలిపారు. శుక్రవారం "ప్రపంచ టీకాల వారోత్సవం (ఏప్రిల్ 24 నుంచి 30 వరకు)" సందర్భంగా, కామినేని ఆసుపత్రుల ఎం'బ్రేస్ వైద్యులు అవగాహన కార్యక్రమంలో భాగంగా టీకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్, ఎం'బ్రేస్ డా. ఎస్. నరసింహారావు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా రోగనిరోధక టీకాలు పిల్లల ఆరోగ్య సంరక్షణను మార్చివేశాయని ఆయన పేర్కొన్నారు. టీకాల వల్ల ఒకప్పుడు ఎక్కువగా కనిపించిన అనేక వ్యాధులు ఇప్పుడు తగ్గిపోయాయని చెప్పారు. అయినప్పటికీ, అసంపూర్ణ టీకాలు అవగాహన లోపం ఇప్పటికీ ఆందోళన కలిగిస్తోందన్నారు. పిల్లలకు పూర్తి రక్షణ కల్పించడానికి, సిఫార్సు చేయబడిన రోగనిరోధక టీకాల షెడ్యూల్‌ను పాటించడం అత్యవసరం అని ఆయన నొక్కి చెప్పారు. కన్సల్టెంట్ పీడియాట్రిషన్ & పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, ఎం'బ్రేస్ డా. కంచన్ ఎస్. చన్నావర్ మాట్లాడుతూ ఐసీయూలో చేరే పిల్లల్లో చాలా ఇన్ఫెక్షన్లు టీకాల ద్వారా నివారించవచ్చని తెలిపారు. రోగనిరోధకత వ్యాధుల తీవ్రతను తగ్గించడమే కాకుండా, ఆసుపత్రిలో చేరడాన్ని మరియు ఇంటెన్సివ్ కేర్ అవసరాన్ని కూడా తగ్గిస్తుందని ఆమె వివరించారు. టీకాల స్వీకరణను మెరుగుపరచడానికి, సరైన కౌన్సెలింగ్ మరియు అవగాహన ద్వారా టీకా పట్ల సంకోచాన్ని పరిష్కరించడం చాలా కీలకమని ఆమె జోడించారు. తరువాత కన్సల్టెంట్ పీడియాట్రిషన్ అండ్ నియోనాటాలజిస్ట్, ఎం'బ్రేస్ డా. ఆర్.వి. సౌజన్య మాట్లాడుతూ టీకా కార్యక్రమం పుట్టినప్పటి నుంచే ప్రారంభమవుతుందని, నవజాత శిశువులు పసిపిల్లలు అత్యంత బలహీనంగా ఉండే దశలలో వారిని రక్షించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆమె నొక్కి చెప్పారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయడం మరియు చిన్నతనంలోనే టీకాలు వేయడం వల్ల మనుగడ మరియు దీర్ఘకాలిక ఆరోగ్య ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి బిడ్డకు టీకాలు సమానంగా అందుబాటులో ఉండేలా చూడటం అత్యవసరం అని ఆమె అభిప్రాయపడ్డారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్, ఏప్రిల్ 24(నినాదం):** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని రాధా మానసిక వికలాంగుల సంస్థలోఏర్పాటు చేసిన దివ్యాంగులకు వాహనాల పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డితో కలిసి హాజరై ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు సదరు వాహనాలను అందజేశారు. అంతేకాకుండా దివ్యాంగులకు హెల్మెట్లను అందజేశారు. శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వికలాంగులకు వాహనాలను అందజేసిందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి లో భాగంగా మైనారిటీలకు కూడా కుట్టుమిషన్లు, ఈ – స్కూటర్ల ను కూడా ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమాంతరంగా కొనసాగిస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు తదితర పేదల సంక్షేమం కోసం పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ రేణుక, డిడిఆర్ సి రమేష్,సూపర్ ఇండెంట్ ఇమానుద్దీన్, ఇతర అధికారులు వనజ, గీత, చంద్ర పావని, యాదగిరి, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, రాగుల వెంకటేశ్వర రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, చెన్న గోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జయపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీల డైరెక్టర్లు భవాని శంకర్, దిండు ప్రవీణ్ గౌడ్, నాయకులు బద్రీనాథ్, భీమిడి రామకృష్ణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, గణేష్ రెడ్డి, బొగ్గరాపు శరత్,చెరుకు చిరంజీవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, షరీఫ్, దాము మహేందర్ యాదవ్, ఆల వెంకట్ రెడ్డి , బొగ్గారపు వరుణ్, శ్రీనాథ్, కొండోజు శ్రీనివాస్, వసంత, సునీల్ బాబు, జాంగిర్ బాబా గౌడ్, నాగార్జున రెడ్డి, విజయ రంగ, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
25 ఏప్రిల్
2026






# ఆత్మహత్యలొద్దు.. తెగించి పోరాడుదాం

- ఆర్టీసీ కార్మికులతో తగవుపెట్టుకుంటే పతనం తప్పదు
- యూనియన్లంటే పాలకులకు భయమెందుకు
- ప్రజారవాణాను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర
- చట్టపరమైన సమ్మెపై నిర్బంధాలు ఆపండి
- మొండివైఖరితో ఎమర్జెన్సీ పరిస్థితులు తీసుకొస్తున్నారు
- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించండి
- డిమాండ్లు పరిష్కరించేవరకు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం
- శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, ఏప్రిల్24(నినాదం) :** సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలు తీసుకోవద్దని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని, తెగించి పోరాడి హక్కులను సాధించుకుందామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్ ఔట్ గేట్ నుంచి ఇన్ గేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి బస్టాండు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదని, ఆర్టీసీ కార్మికులతో తగవు పెట్టుకోవడం పాలకుల వినాశనానికి నాంది పలికే ప్రమాదం ఉందని, గత ప్రభుత్వ తప్పిదమే ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. కార్మిక యూనియన్లంటే పాలకులకు ఎందుకు అంత భయమని, హక్కుల కోసం పోరాడే గొంతులను నొక్కేయాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ప్రజారవాణా వ్యవస్థను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేత, గుర్తింపు సంఘం ఎన్నికలు, వేతన సవరణ, పనిభద్రత, బకాయిలు, పనిభద్రత, కొత్తబస్సుల కొనుగోలు తదితర డిమాండ్లు ప్రభుత్వానికి సాధ్యం కానివికాదని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ చట్టబద్ధంగా సమ్మె చేస్తుంటే అరెస్టులు, అక్రమ నిర్బంధాలు ఎందుకు విధిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకుండా రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను తీసుకొస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు తాము ఆర్టీసీ కార్మికులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తక్షణమే ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, మిర్యాల రంగయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, కె రత్నకుమారి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి,, నాయకులు ఎర్రబెల్లి శంకర్, గుమ్మడెల్లి దుర్గయ్య, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, యూసుఫ్, సత్యనారాయణా చారి, షాహీన్, కైసర్, మేదిని లక్ష్మి, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు సహకరించండి

**చుంచుపల్లి తహసీల్దార్ కూచిపూడి నాగరాజు పిలుపు**

**క్షేత్రస్థాయిలో 'ఈ-రోల్ మ్యాపింగ్' ప్రక్రియ ప్రారంభం**



**కొత్తగూడెం, ఏప్రిల్ 24(నినాదం) :**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలో ఓటర్ల జాబితా సమగ్ర ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభమైందని చుంచుపల్లి తహసీల్దార్ కూచిపూడి నాగరాజు తెలిపారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) కార్యక్రమం అమలు జరుగుతోందని, దీనికి ఓటర్లందరూ సహకరించాలని ఆయన కోరారు.

**బిఎల్ఓల ద్వారా ఇంటింటి సర్వే** ఈ ప్రక్రియలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్.వో) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తహసీల్దార్ పేర్కొన్నారు. 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఓటరు వివరాలను "ఈ-రోల్ మ్యాపింగ్" చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఒకే కుటుంబంలోని సభ్యులందరినీ ఒకే చోట చేర్చేలా 'కుటుంబ మ్యాపింగ్' ప్రక్రియకు శ్రీకారం చుట్టామని, ఇది ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తుందని ఆయన వివరించారు.

**ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలి:**
మండల పరిధిలోని 18 పంచాయతీలలో ఉన్న 41 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లు తమ పరిధిలోని బిఎల్ఓలను సంప్రదించి తమ వివరాలను, కుటుంబ సభ్యుల వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.

**ఖచ్చితమైన జాబితాయే లక్ష్యం:**
భవిష్యత్తులో జరిగే ఎన్నికల కోసం ఎటువంటి తప్పులు లేని, ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తహసీల్దార్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరు ఈ రోల్ మ్యాపింగ్‌లో భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం) :** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో ఈ నెల 28న పెండింగ్ లో ఉన్న ఫీజు రీయెంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల విడుదల కోసం తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర నిర్వహిస్తున్నామననారు. రాష్ట్ర వ్యాప్తంగా 8300 కోట్ల రూపాయలు స్కాలర్ షిప్ బకాయిలు ఉండడం వలన పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి ఉంది ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థులకు చదువును దూరం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. విద్యారంగాన్ని ప్రాథమితం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి విఫలమైందని అదేవిధంగా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని దీని ద్వారా విద్యార్థులకు ఎంతో ఇబ్బందులు కలుగుతాయని ఆయన అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పాదయాత్రను విద్యార్థులు అందరూ కలిసి కూడా విజయవంతం చేయాల్సిందిగా అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ జిల్లా సమితి సభ్యుడు కిషోర్ నగర నాయకులు దిలీప్, గణేష్, నిరాజ్, శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత భవనాల నిర్మాణాలకు కృషి చేస్తాం

**డి.జి.పి. శివంధర్ రెడ్డి, ప్రభుత్వ విప్**

**ఆది శ్రీను, మానాల వెల్లడి**





**ఆర్మూర్, ఏప్రిల్ 24(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టి అమలు చేస్తుందని, విడతల వారీగా అన్ని గ్రామాలలో, అన్ని మండల కేంద్రాల్లో, అన్ని మున్సిపల్ లో, పురపాలక సంఘాల్లో అద్దె భవనంలో కొనసాగుతున్న అన్ని శాఖలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని రాష్ట్ర డిజిపి శివంధర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీను, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్ర శివారులో గల రుద్రంగి మండలంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో, ఆయా గ్రామాల ప్రజల సమక్షంలో వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి రుద్రంగి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవనానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన అప్పుల కే వడ్డీలు కట్టడం జరుగుతుందని, దీంతో కొంత అభివృద్ధి కుంటూ పడిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయ వనరులు సమకూర్చుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధిలో మాత్రం సీఎం కృషి చేస్తూనే ఉన్నారని, మరో రెండేళ్లలో పూర్తిస్థాయిలో రాష్ట్రం అభివృద్ధి బాటలో కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చేసిన డీజీపీ శివందర్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనుకు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డికి జిల్లా ఎస్పీ తో పాటు, డివిజన్, మండల శాఖల అధికారులు ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రేగాను పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి



**మణుగూరు ఏప్రిల్ 24 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ను శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి వారి బృందం పరామర్శించారు. ఇటీవల అస్వస్థత గురైన కాంతారావు హైదరాబాదులో మెరుగైన వైద్యం చేయించుకుని సొంత గ్రామం కరకగూడెం గ్రామానికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నట్లుగా సమాచారం తెలుసుకున్న గురజాల గోపి తన బృందంతో వెళ్లి ఆయనే పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పార్టీలు వేరైనా అభిమతాలు వేరైనా మనుషులు ఎవరు మానవత్వాన్ని మరువకూడదని నినాదాన్ని గురజాల గోపి స్పష్టంగా అమలు చేసి తీరారు. పార్టీలు వేరే అవ్వచ్చు సిద్ధాంతాలు వేరే కావచ్చు కానీ ఏ పార్టీలో ఉన్న మానవత్వం మరవకూడదని గురజాల గోపీ స్పష్టం చేశారు. పార్టీలు వేరైనా సిద్ధాంతపరంగా రాజకీయాల్లో శాశ్వత శత్రువులు గాని మిత్రులు గాని ఉండరు అనేది నినాదాన్ని కచ్చితంగా అమలు చేస్తే తీరిన గురజాల గోపి అన్ని పార్టీలకు ఆదర్శంగా నిలిచారు. సాటి మానవుడు ఆపదలను ఇబ్బందులను తన ఇబ్బందులుగా మార్చుకొని ఎవరి దగ్గరికి అయిన మనస్ఫూర్తిగా పలకరించే పెద్ద మనసు ఉన్న వ్యక్తి గురజాల గోపి. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డబోయిన రేణుక, దేరంగుల సుజాత, బాడిశ పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# స్కూల్ స్థల పరిశీలన జరిపిన కలెక్టర్





**శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**నిజామాబాద్ ప్రతినిధి , ఏప్రిల్ 24 ( నినాదం):** అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ నిర్మాణానికి ఈ స్థలాన్ని ఖరారు చేసినందున, శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే మంజూరీ తెలుపబడిన బోధన్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీ.ఈ రాందాస్, తహసీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సన్మానించిన బిసిటియు నాయకలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం) :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డా.నాగమోహన్ ని బిసిటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆసుపత్రిలోని ఆయన ఛాంబర్ లో కలిసి శాలువా, పూల బొకే తో పాటు సావిత్రి బాయి పూలే జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సేవా గుణం, పేదల పక్షపాతి అయిన నాగమోహన్ జిల్లా ఆసుపత్రి కి సూపరింటెండెంట్ గా రావడం తో పేదలకు ఆరోగ్య పరంగా మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్, టిఎన్జీవో జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు పెద్దొల్ల నాగరాజు, బిసిటియు అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కోశాధికారి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, వేణు, రవిచంద్ర, సుమన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం):** జిల్లాలోని ప్రతి నివాస ప్రాంతంలో ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి. అధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం బోధన్ బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారువేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున, నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు చేపట్టడానికి ముందు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన తరహాలోనే అనంతగిరి, నెహ్రూనగర్ గ్రామాలకు సైతం సమృద్ధిగా తాగునీటి సరఫరా కోసం ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, మంచినీటి సరఫరా వ్యవస్థకు ఎక్కడ కూడా అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పైప్ లైన్లు, వాల్వ్ లకు నష్టం కలిగేలా వ్యవహరించే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, మిషన్ భగీరథ ఈ.ఈలు రాకేష్, స్వప్న, డీఎల్పీఓలు శ్రీనివాస్, నాగరాజు, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

